గ్రూప్-4 ఫలితాల్లో 22వ ర్యాంకు

బొలిశెట్టి సచిన్

దండేపల్లి, ఫిబ్రవరి 10 : శుక్రవారం వెలువడిన గ్రూప్-4 ఫలితాల్లో దండేపల్లి మండల కేంద్రానికి చెందిన బొలిశెట్టి సచిన్ జిల్లా 22వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 540 ర్యాంకు సాధించాడు.300 మార్కులకు గాను 191 మార్కులు సాధించాడు. సచిన్ దండేపల్లి మండల కేంద్రంలోని భారతి విద్యానికేతన్‌లో పదవతరగతి వరకు, ఇంటర్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో, డిగ్రీ హైదరాబాద్‌లోని నిజాం కళాశాలలో చదువుకున్నాడు. సచిన్ తండ్రి రాజన్న వెల్గనూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు.జిల్లా స్థాయిలో ర్యాంకు సాధించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఓరియంట్ కంపెనీలో మైనింగ్ లీజుపై స్థానికుల వ్యతిరేకత

- ఈ నెల 15న ఓరియంట్ కంపెనీ మైనింగ్ లీజుపై ప్రజాభిప్రాయ సేకరణ
- పాత హామీలు అమలు చేశాకే చేపట్టాలని స్థానికుల డిమాండ్
- ఓరియంట్ మైనింగ్ లీజుపై తీవ్ర వ్యతిరేకత
- రాజకీయ నేతలు, యూనియన్ల నేతల స్పందించడం లేదని మండిపాటు

దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ

కాసిపేట, ఫిబ్రవరి 10 : కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీకి సంబంధించి మైనింగ్ లీజుపై ఈ నెల 15న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణపై స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. దేవాపూర్, మద్దిమాడ, గట్రావ్‌పల్లి గ్రామ పంచాయతీల్లో విస్తరించి ఉన్న ఓరియంట్ సిమెంట్ కంపెనీ ప్రతి సారి ప్రజాభిప్రాయ సేకరణలో ఉపాధి కల్పిస్తామని, అభివృద్ధి చేస్తామని మాట ఇస్తూ మైనింగ్ లీజును పొందుతూ ఉద్యోగాలివ్వకుండా మోసం చేస్తున్నారని స్థానికులు మండి పడుతున్నారు. పాత హామీలే ఇంత వరకు అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీటిపై రాజకీయ నేతలు, కార్మిక యూనియన్ల నాయకులు స్పందించకుండా కంపెనీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

అమలు కాని హామీలు..!

కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామ పంచాయతీలో ఈ నెల 15న టీఎస్‌పీసీబీ నిజామాబాద్ వారితో నిర్వహించే టీఎస్ఎండీసీ హైదరాబాద్ వారి 588.26 హెక్టార్ల మైనింగ్ లీజు కోసం జరగబోయే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంపై స్థానికుల నుంచి నిరసన వ్యక్తమవుతున్నది. 2018 సంవత్సరంలో టీఎస్ఎండీసీ హైదరాబాద్, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్, క్లైమెట్ చేంజ్ న్యూఢిల్లీ సమర్పించిన ఫాం-1, టర్మ్ ఆఫ్ రిఫరెన్స్, ప్రీ ఫెసిబులిటీ రిపోర్ట్ సమర్పించిన దాని ప్రకారం 2018లో 275 హెక్టార్ల మైనింగ్ లీజును ఆమోదం పొందడానికి గాను 315 స్థానికులకు మైనింగ్‌లో పర్మినెంట్‌గా ఉద్యోగాలు ఇస్తామని, సిమెంట్ కంపెనీలో 2200 మందికి పర్మినెంట్‌గా ఉద్యోగాలు ఇస్తామని, దీని ద్వారా దాదాపు 11000 మందికి జీవనోపాధి లభిస్తుందని తెలియజేసి మైనింగ్ లీజును పొందారని, ఇప్పటి వరకు ఎలాంటి ఉద్యోగాలివ్వలేదని స్థానికులు మండిపడుతున్నారు. మళ్లీ ఇప్పుడు కూడా స్థానికులను మోసం చేయడానికి తిరిగి దేవాపూర్ గ్రామ పంచాయతీలో ఫిబ్రవరి 15న టీఎస్‌పీసీబీ నిజామాబాద్ వారిచే నిర్వహించే టీఎస్ఎండీసీ హైదరాబాద్‌వారి 588.26 హెక్టార్ల మైనింగ్ లీజు కోసం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ రిపోర్ట్, ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ ప్లాన్ ద్వారా మరల 588.26 హెక్టార్ల రిజర్వ్ ఫారెస్ట్ భూమిని లీజుకు తీసుకొని 189 మంది స్థానికులకు అర్హతను బట్టి ఉద్యోగాలు ఇస్తామని ప్రభుత్వానికి రిపోర్ట్ ఇచ్చారని, గతంలో చెప్పిన వాటినే పాటించకుండా తిరిగి ఫిబ్రవరి 15న ప్రజాభిప్రాయ సేకరణను వ్యతిరేకిస్తున్నట్లు స్థానిక నిరుద్యోగులు, గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. 2018లో చెప్పిన విధంగా స్థానికులకు వెంటనే ఉద్యోగాలు ఇచ్చిన తర్వాత మరల పెసా చట్టం ప్రకారం గ్రామ సభ నిర్వహించి, గ్రామ సభలో ఆమోదం పొందిన తర్వాతనే ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. 2018లో తీసుకున్న మైనింగ్‌లో ఉద్యోగాలను వేరే రాష్ట్రాల నుంచి ఉద్యోగులను కాంట్రాక్ట్ బేసిక్ నందు పెట్టుకొని పనులు చేయించుకుంటున్నారని, దీంతో ఓరియంట్‌పై పూర్తిగా నమ్మకం లేకుండా పోయిందన్నారు. ఇక మళ్లీ నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. కనీసం స్థానికుల తరపున పోరాటాలు చేయాల్సిన రాజకీయ నాయకులు, కార్మిక యూనియన్ల నాయకులు పట్టించుకోవడం లేదని మండి పడుతున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్‌కు సైతం గత మైనింగ్ లీజు ప్రజాభిప్రాయ సేకరణ సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాలు, అభివృద్ధి చేశాకే మళ్లీ ఇప్పటి మైనింగ్ లీజు ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని స్థానికులు వినతిపత్రం సైతం అందించారు.

ప్రతిసారి స్థానికులకు అన్యాయమే..

రొడ్డ రవికుమార్

ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఎప్పుడు స్థానికులకు అన్యాయమే చేస్తుంది. 2018లో ఏదైతే హామీలు ఇచ్చి నమ్మ బలికి లీజు తీసుకొని కోట్లు సంపాదిస్తూ మళ్లీ ఇప్పుడు మోసం చేసి మైనింగ్ లీజును పొందడానికి ప్రయత్నిస్తున్నది. స్థానికులకు ఉద్యోగాలు కల్పించిన తర్వాతనే మైనింగ్ లీజును చేపట్టాలి. ప్రశ్నించే వారిని టార్గెట్ చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఎలాగైనా ప్రజాభిప్రాయ సేకరణను విజయవంతం చేయాలని చూస్తున్నది. స్థానికులను మభ్య పెట్టడానికి బిర్యానీలు పెట్టి, ఇతర ఆశలు పెట్టి పొందాలని కుట్రలు చేస్తున్నారు. ప్రజాభిప్రాయ సేకరణను స్థానికులు, ఆదివాసీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. మాకు అన్యాయం చేస్తే కోర్టును ఆశ్రయిస్తాం.

- రొడ్డ రవి కుమార్ (స్థానిక నిరుద్యోగి)

స్థానికులకు ఉద్యోగాలివ్వాలి..

దండవేణి చందు

గతంలో స్థానిక నిరుద్యోగులమంతా కలిసి ఉద్యోగాల కోసం పొరాటాలు చేశాం. కాని ఇప్పటి వరకు ఉద్యోగాలివ్వలేదు. ఇప్పుడు కూడా ఇవ్వరు. ఈ సారి మైనింగ్ ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటాం. స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చి ప్రభావిత గ్రామాలను అభివృద్ధి చేయాలి. తర్వాతే మైనింగ్ లీజు చేపట్టాలి. ఓరియంట్ కంపెనీతో భూగర్భ జలాలు కలుషితమై అనేక మంది కిడ్నీ సమస్యలు, మోకాళ్ల సమస్యలతో బాధ పడుతున్నారు. ఇన్ని బాధలు పడుతున్నా స్థానికులకు ఎలాంటి న్యాయం చేయడం లేదు. ఇక్కడి ముడిసరుకును ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఇక్కడ ఖనిజ సంపద తగ్గిపోతుంది. భావి తరాలకు భవిష్యత్తు లేకుండా చేస్తున్నారు.

-దండవేణి చందు (యువశక్తి యూత్ అధ్యక్షుడు)

సింగరేణి

పనితీరును మెరుగు పర్చుకోవాలి

- మందమర్రి ఏరియా జీఎం మనోహర్

మందమర్రి, ఫిబ్రవరి 10: సింగరేణి ఉద్యోగులు, కార్మికులు పనితనాన్ని మెరుగు పర్చుకోవాలని తద్వారా నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడం సులభతరమవుతుందని సింగరేణి మందమర్రి ఏరియా జీఎం మేనేజర్, మల్టీ డిపార్ట్‌మెంటల్ కమిటీ చైర్మన్ ఏ మనోహర్ అన్నారు. సింగరేణి సీ అండ్ఎండీ బలరాం ఆదేశాల మేరకు ఏరియాలోని కేకే ఓసీలో శనివారం మొదటి, మూడవ షిఫ్టులలో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం మనోహర్ మాట్లాడుతూ కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను, సాధించిన విజయాలను, భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనుల్లో యంత్రాల వినియోగం, సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమ, ఫైనాన్స్ విషయాలను వివరించారు. అనంతరం ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులను అందజేసి రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూజీఎం, కన్వీనర్ ఏ రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సీఎంవోఏఐ అధ్యక్షుడు రమేశ్, డీజీఎం(ఈ అండ్ ఎం) కే.సత్యనారాయణ రాజు, డీజీఎం(ఎఫ్ అండ్ ఏ) ఆర్‌వీఎస్‌కే.ప్రసాద్, డీజీఎం(ఐఈడీ) రాజన్న, డీవైపీఎం మైత్రేయబంధు, గని మేనేజర్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 10: సంస్థ నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కార్మికులు, అధికారులు సమిష్టి కృషి చేయాలని శ్రీరాంపూర్ ఏరియా ఎస్వోటూజీఎం రఘుకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ ఆర్కే న్యూటెక్ గనిపై ఏజెంట్ రాముడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం నిర్వహించారు. కార్మికులకు సంస్థ లక్ష్యాలు, ఉత్పత్తి, రక్షణ, సంక్షేమంపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. కార్మికులచే రక్షణ సూత్రాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మల్టీ డిపార్ట్‌మెంటల్ టీం కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, డీవైజీఎం చిరంజీవులు, అరవిందరావు, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, గ్రూప్ ఈఈ మల్లయ్య, ఏఎస్వో శ్రీధర్ రావు, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్కే న్యూటెక్ గని మేనేజర్ స్వామిరా, సీనియర్ పీవో కాంతారావు, పాల్ సృజన్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్, సేఫ్టీ ఆఫీసర్ కొట్టె రమేశ్, సర్వే ఆఫీసర్ పిచ్చేశ్వర్‌రావు, ఈఈ కృష్ణ, రాజగోపాలాచారి, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సింగరేణి పీఆర్వో శ్రీకాంత్‌కు డాక్టరేట్

శ్రీకాంత్‌ను అభినందిస్తున్న జీఎం సురేశ్

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 10 : సింగరేణి కాలరీస్ కంపెనీ ప్రజా సంబంధాల అధికారి శ్రీరాముల శ్రీకాంత్‌కు నిజామాబాద్ తెలంగాణా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. రోల్ ఆఫ్ సోషల్ మీడియా ఇన్ సోషల్ అండ్ పొలిటికల్ మూమెంట్స్ ఏ కేస్ స్టడీ ఆఫ్ తెలంగాణ మూమెంట్ అన్న అంశంపై అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజారాం పర్యవేక్షణలో శ్రీకాంత్ పరిశోధన చేశారు. సామాజిక, రాజకీయ ఉద్యమాల్లో సోషల్ మీడియా బలమైన పాత్ర పోషిస్తున్నదని, ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలోనూ సోషల్ మీడియా పాత్ర ఎక్కువగా ఉందన్న విషయాన్ని తన పరిశోధన పత్రంలో సమర్పించారు. ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్‌గా ఉస్మానియాకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టీ సతీశ్ వైవా వాయిస్‌ని నిర్వహించి డాక్టరేట్ ప్రదానం చేశారు. కరీంనగర్ జిల్లా కాపువాడకు చెందిన రిటైర్డ్ బీఎస్ఎన్ఎల్ అధికారి శ్రీరాముల మల్లేశం-దేవిక కుమారుడైన శ్రీకాంత్ ఉన్నత చదువులు చదివారు. ఎమ్మెస్సీ (ఎలక్ట్రానిక్స్), ఎంబీఏ, ఎంసీజే, ఎంఎస్ డబ్ల్యూ పూర్తి చేశారు. ఆయన సబ్ ఎడిటర్‌గా ప్రముఖ పత్రికలో ఏడేళ్ల పాటు, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో హైదరాబాద్‌లో జూనియర్ గ్రేడ్ ఐఐఎస్ అధికారిగా మూడేళ్ల పాటు సేవలందించారు. ఎనిమిదేళ్లుగా సింగరేణి కాలరీస్‌లో వెల్ఫేర్ ఆఫీసర్‌గా, పర్సనల్ అధికారిగా, ప్రస్తుతం హైదరాబాద్ హెడ్డాఫీస్‌లో కంపెనీ ప్రజా సంబంధాల అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. శ్రీకాంత్‌కు జర్నలిజంలో డాక్టరేట్ ప్రకటించడంపై జీఎం(కోఆర్డినేషన్), చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఎం సురేశ్ అభినందించారు. సింగరేణిలో ప్రజా సంబంధాలను మరింత మెరుగు పరిచేందుకు తన పరిశోధన, అనుభవాన్ని ఉపయోగించాలన్నారు.

షాదీఖానా స్థలాన్ని కబ్జా నుంచి కాపాడండి

బెల్లంపల్లి, ఫిబ్రవరి 10 : పట్టణంలోని షంషీర్‌నగర్ షాదీఖానా స్థలా న్ని కబ్జా కాకుండా అక్రమార్కుల నుం చి కాపాడాలని ముస్లిం మైనార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం ఆర్డీవో హరికృష్ణకు వినతిపత్రం సమర్పించారు. నకిలీ రెవెన్యూ ప్రత్రాలు సృష్టించి కోర్టులను తప్పుదారి పట్టించి ఆర్డర్లు పొందుతూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించా రు. కబ్జా చేసిన స్థలాన్ని లక్షల్లో అమ్ముకుంటున్నారని విమర్శించారు. గతంలో ఫిర్యాదు చేసినా ఎన్నికల ప్రక్రియతో జాప్యం జరిగిందని పేర్కొన్నారు. షాదీ ఖానా స్థలం కాపాడి భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సానుకూలంగా స్పందించిన ఆర్డీవో కబ్జాదారులపై చర్యలు తీసుకుని ముస్లింలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో నాయకులు అన్వర్‌ఖాన్, అఫ్జల్, షరీఫ్, ఎండీ గౌస్, అమానుల్లాహ్‌ఖాన్, జావీద్ ఖాన్, అఫ్జల్ బాబా, అఫ్జల్ రజ్వీ, ఎండీ. ఆసీఫ్, ఎం.డీ జా ఫర్, తాజ్‌ఖాన్, మహబూబ్, ఫిరోజ్‌ఖాన్, షాదఫ్, సాబీర్ పాల్గొన్నారు.

పెంచిన వేతనాన్ని అందించాలి

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 10 : కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రూ. వెయ్యి వేతనాన్ని ఈ నెల నుంచి అందించే విధంగా కౌన్సిల్ తీర్మానించాలని కోరుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం చైర్మన్ రావుల ఉప్పలయ్యకు వినతిపత్రం అందించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్‌కు ఈ సందర్భంగా శాలువాకప్పి సన్మానించారు. వయసు పైబడిన కార్మికులు స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశమివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ, నాయకులు ఉప్పులేటి రామస్వామి, లింగ య్య, ఆత్మకూరి తిరుపతి, ఆవుల శ్రీనివాస్, ఆవునూరి సుధాకర్, రాజు, రవి, కుమారస్వామి, నవీన్, సోహైల్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఇన్‌చార్జి ఎస్వోను సస్పెండ్ చేయాలి

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 10 : తాండూరు మండల కేజీబీవీ ఇన్‌చార్జి స్పెషల్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేయాలని శనివారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఈవో యాదయ్యకు వినతి పత్రం అందజేశారు. ఇన్‌చార్జి ఎస్వో సుమన హిందీ సీఆర్‌టీ అడ్మినిస్ట్రేషన్ గాలికి వదిలి తన ఇష్టానుసారంగా సోషల్ మీడియా, యూ ట్యూబ్‌లలో వీడియోలు చేస్తున్నదన్నారు. వర్కర్‌లతో పని చేయించాల్సిందిపోయి విద్యార్థులతో పనులు చేయిస్తుందన్నారు. సమయపాలన పాటించడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు, టీవీయూవీ రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్, వీజేఎస్ జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు జుమ్మిడి గోపాల్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సల్మాన్ పాషా, టీవీఎస్ జిల్లా అధ్యక్షుడు రేగుంట క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బైండోవర్ ఉల్లంఘన కేసులో జైలు శిక్ష

దండేపల్లి, (లక్షెట్టిపేట), ఫిబ్రవరి10: లక్షెట్టిపేట మండలం తిమ్మాపూర్‌కు చెందిన గుడుంబా విక్రయించినందుకు నాంపల్లి రామక్క, కోట పోషమ్మను గతంలో తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. బైండోవర్ ఉల్లంఘించి తిరిగి నాటుసారా విక్రయిస్తూ పట్టుబడ్డారు. బైండోవర్ ఉల్లంఘించినందుకు గాను నోటీసు జారీ చేసి జరిమానా విధించారు. తహసీల్దార్ రాఘవేంద్రారావు బైండోవర్ కాలపరిమితి వరకు జైలుశిక్ష విధించగా రిమాండ్ నిమిత్తం ఆదిలాబాద్ జిల్లా జైలుకు పంపించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ బాబా, సిబ్బంది ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

మందమర్రి, ఫిబ్రవరి 10: మందమర్రి పట్టణంలోని పాతబస్టాండ్ ఏరియాలో గల ఫ్లైఓవర్ వంతెనపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. పట్టణ ఎస్ఐ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం..బెల్లంపల్లి పట్టణానికి చెందిన సిరాజ్ తన భార్య ఇసాత్‌బేగం, కూతురు సోనా, కొడుకు అజాంతో కలిసి మంచిర్యాలలోని దవాఖానకు వెళ్లి రాత్రి సమయంలో తిరిగి ద్విచక్ర వాహనంపై బెల్లంపల్లికి వెళ్తున్నారు. పాత బస్టాండ్ నాలుగు వరుసల రహదారి ఫ్లై ఓవర్ వంతెనపై వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన కారు ఢీ కొనడంతో నలుగురు గాయపడ్డారు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది మంచిర్యాల దవాఖానకు తరలించారు. దవాఖానలో నలుగురు చికిత్స పొందుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో ప్రతిభ

ప్రతిభ సాధించిన ఇంటర్ సర్కిల్ ఫుట్‌బాల్ ఎస్‌బీఐ జట్టు

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 10 : ఢిల్లీలో నిర్వహించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటర్ సర్కిల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - హైదరాబాద్ జట్టు మూడవ స్థానంలో నిలిచినట్లు జట్టు కోచ్ ఈఎస్ శ్యాం శనివారం తెలిపారు. ఈ పోటీల్లో మొత్తం 16 టీంలు పాల్గొనగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చి హైదరాబాద్ టీం మూడవ స్థానంలో నిలిచిందన్నారు. భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థానాన్ని సాధించే దిశగా కృషి చేస్తామన్నారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు డీవైఎస్వో శ్రీకాంత్ రెడ్డి, పలువురు ఫుట్‌బాల్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

బ్రాండెడ్ హెల్మెట్లనే ధరించాలి : ఎంవీఐ

అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ వివేకానందరెడ్డి

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 10: ద్విచక్ర వాహనదారులు నాణ్యమైన, ఐఎస్ఐ బ్రాండెడ్ గుర్తింపు గల హెల్మెట్లనే ధరించాలని మంచిర్యాల సీనియర్ మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వివేకానందరెడ్డి అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా శనివారం మంచిర్యాల జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి లైసెన్స్, వాహనాల రిజిస్ట్రేషన్, ఇతర పనుల నిమిత్తం వచ్చిన వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్ల పరిశీలన

ఏర్పాట్లు పరిశీలిస్తున్న చైర్మన్, వైస్‌చైర్మన్

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 10: మంచిర్యాల గోదావరి తీరంలో ఈనెల 21నుంచి నిర్వహించే సమ్మక్క, సారలమ్మ జాతర ఏర్పాట్లను శనివారం మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య, వైస్‌చైర్మన్ సల్ల మహేశ్, కమిషనర్ మారుతీప్రసాద్, ఎంఈ మధూకర్, కౌన్సిలర్లు కలిసి అమ్మవార్ల గద్దెల వద్ద ప్లాట్‌ఫాంలు, మరుగుదొడ్లు, ఇతర పనులను పరిశీలించారు. ప్రత్యేక నిధులతో శాశ్వత ఏర్పాట్లు చేపట్టాలని చైర్మన్ అన్నారు.

నెల్లూరు రోడ్డు ప్రమాదంలో మంచిర్యాల వివాహిత మృతి

రూప (ఫైల్)

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 10: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూర్ జిల్లా కావలి ముసునూరు టోల్‌ప్లాజా వద్ద శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మంచిర్యాలకు చెందిన రూప (36) మృతిచెందింది. మందమర్రి సింగరేణి ఉన్నత పాఠశాల హెచ్ఎం గా పనిచేస్తున్న అన్నపూర్ణ మంచిర్యాల పట్టణంలోని గౌతమినగర్‌లో నివాసం ఉంటున్నది. ఈమె కొడుకు కశ్యాప్, కోడలు రూప చైన్నైలో స్థిరపడ్డారు. శుక్రవారం రాత్రి హైదరాబాదీలో ఉన్న తల్లిని చూసేందుకు ప్రైవేట్ బస్సులో రూప చెన్నై నుంచి బయలుదేరింది. ముసునూర్ టోల్‌ప్లాజా వద్ద రెండు లారీలు ఢీకొన్న ప్రమాదంలో బస్సుకు ఓ లారీ వచ్చి ఢీకొన్నది. అదే బస్సులో ఉన్న రూపకు తీవ్ర గాయాలై మృతి చెందింది. మృతురాలికి కుమారుడు సిద్ధార్థ్ ఉన్నాడు.

తహసీల్దార్ల బదిలీ

నస్పూర్, ఫిబ్రవరి 10 : లోక్ సభ ఎన్నికలను దృష్టిలో ఎన్నికల కమిషన్ జిల్లాలోని పలువురు తహసీల్దార్లను బదిలీ చేసింది. జిల్లాలోని తాండూర్ తహసీల్దార్ రోహిత్, మంచిర్యాల డీఏవో జ్యోత్స్న, బెల్లంపల్లి డీఏవో దేశ్‌పాండే శ్రీనివాసరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ సునీల్‌ను కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. భీమారం తహసీల్దార్ విశ్వంభర్‌ను జగిత్యాల జిల్లాకు బదిలీ అయ్యారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

రేండ్లగూడలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జన్నారం, ఫిబ్రవరి 10 :మండలంలోని రేండ్లగూడ గ్రామంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఇందన్‌పెల్లి, మురిమడుగు, వెంకటాపూర్, కలమడుగు, ధర్మారం, బాదంపెల్లి, కవ్వాల్, కొత్తపేట, రాయికుంట, మొర్రిగూడ, జన్నారం, కిష్టాపూర్‌లో సీసీ రోడ్లు, కల్వర్టులు, డ్రైనేజీల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముజఫర్‌అలీఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య, సుధాకర్‌నాయక్, సయ్యద్‌ఫసిఉల్లా తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం

వేమనపల్లి, ఫిబ్రవరి 10 : మండల కేంద్రంతో పాటు ముల్కలపల్లి,కేతనపల్లి గ్రామాల్లో శనివారం ఎంపీటీసీ ఆర్. సంతోష్‌కుమార్ ప్రారంభించారు. ఉపాధి హామీ నిధులు రూ. 35 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీ, మండల కో ఆప్షన్ సభ్యుడు ముజ్జు, స్పెషల్ ఆఫీసర్ జాఫర్, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య మాదిగ, నాయకులు ఒడిల రాజన్న, లచ్చయ్య, మాజీ సర్పంచ్‌లు దుర్గక్క, శంకర్, భీమయ్య, మాజీ ఎంపీటీసీ శకుంతల, ఉపసర్పంచ్ ఒల్లేశ్, సురేశ్, పోచయ్య, రాంచంద్రం, శేఖర్, సమ్మయ్య, నాగేశ్ తదితరులున్నారు.

పొన్నారంలో డీపీవో పర్యటన

పనులను పరిశీలిస్తున్న డీపీవో వెంకటేశ్వరరావు

మందమర్రి రూరల్, ఫిబ్రవరి 11 : మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామాన్ని డీపీవో వెంకటేశ్వరరావు శనివారం సందర్శించారు. స్వచ్ భారత్ కార్యక్రమంలో భాగంగా డీపీవో గ్రామంలోని పరిశుభ్రతను పరిశీలించారు. పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సునీత, ఎంపీవో బీరయ్య పంచాయతీ సెక్రటరీ హరీశ్ ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా అధ్యక్షుడు ఈద లింగయ్య ఉన్నారు.

పల్స్ పోలియోపై శిక్షణ తరగతులు

వైద్యాధికారులకు శిక్షణ ఇస్తున్న డా.అథుల్

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 10 : మంచిర్యాల జిల్లా ఐడీవోసీ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో శనివారం పల్స్ పోలియోపైన వైద్యాధికారులకు, సూపర్‌వైజర్లకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్సల్‌టెంట్ డబ్ల్యూహెచ్‌వో అథుల్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు జరిగాయి. జిల్లాలో ముందస్తుగా మైక్రోప్లాన్ తయారు చేయడం, గ్రామాల్లో ప్రచారం చేయడం, ఆరోగ్య సిబ్బందికి స్కిల్స్ పెంపొందించడం అంశాలపైన శిక్షణ తరగతులను నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 3 నుంచి పోలియో కేంద్రాల్లో ఐదేండ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయనున్నట్లు, మార్చి 4 నుంచి 6 వరకు ఇంటింటికీ తిరిగి చుక్కల మందు వేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి అనిత, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు విజయ నిర్మల, విజయపూర్ణిమ, పీవో నీరజ, డీఎస్‌వో ఫయాజ్, డెమో బుక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అక్కడ చోరీ.. ఇక్కడ పరికరాలు..!



గోదావరిఖని గౌతమీ నగర్‌లో ఎస్‌బీఐ ఏటీఎంలో చోరీకి పాల్పడుతున్న దుండగుడు

మందమర్రి : అందుగులపేట వద్ద దుండగులు పడేసిన ఏటీఎం, గ్యాస్ కట్టర్ పరికరాలు

మందమర్రి, ఫిబ్రవరి 10: మందమర్రి మండల పరిధిలోని అందుగుల పేట గ్రామ సమీపంలో ఏటీఎం పరికరాలు లభ్యమయ్యాయి. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఎన్‌టీపీసీలో గల ఏటీఎంలో దోపిడీకి పాల్పడిన దుండగులు దానికి సంబంధించిన పరికరాలతో పాటు ఏటీఎం ధ్వంసం చేయడానికి వినియోగించిన పరికరాలను అందుగులపేట సమీపంలో పడేసి వెళ్లినట్లు పోలీసులు భావిస్తున్నారు. గ్రామానికి చెందిన వ్యక్తులు డయల్ 100కు అందించిన సమాచారంతో సంఘటన స్థలానికి వెళ్లిన మందమర్రి పోలీసులు పరిశీలించి గోదావరిఖని ఎన్‌టీపీసీ పోలీసులకు సమాచారం ఇచ్చారు. గోదావరిఖని పోలీసులు, వేలి ముద్రల సేకరణ నిపుణులు పరికరాలను పరిశీలించారు. ఏటీఎంలో డబ్బులు నిలువ చేసే రెండు ప్లాస్టిక్ బాక్సులు, ఏటీఎంను ధ్వంసం చేసేందుకు వినియోగించిన గ్యాస్ కట్టర్, రెండు గ్యాస్ సిలిండర్‌లు లభ్యమైనట్లు మందమర్రి ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు. గోదావరిఖని పోలీసుల సమాచారం మేరకు స్థానిక టోల్‌ప్లాజా వద్ద సీసీ కెమెరాల పుటేజీని పరిశీలించగా దుండగుల వాహనం బెల్లంపల్లి వైపు వెళ్లినట్లు గుర్తించినట్లు తెలిపారు. దుండగులు పడేసి వెళ్లిన పరికరాలను గోదావరిఖని ఎన్‌టీపీసీ పోలీసులు పంచనామా అనంతరం తీసుకువెళ్లారని ఆయన తెలిపారు.

గోదావరిఖని ఏటీఎంలో చోరీ

- రూ. 27,75,400 లూటీ

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 10: రామగుండంలో ఎన్టీపీసీ రింగ్‌రోడ్ నుంచి ఆర్ఎఫ్‌సీఎల్‌కు వెళ్లే మార్గంలో గౌతమినగర్‌లోని ఎస్‌బీఐ ఏటీఎంలో దుండగులు రూ. 27,75400 ఎత్తుకెళ్లారు. శనివారం రాత్రి 2 గంటల సమయంలో సీసీ కెమెరాలకు నల్ల స్ప్రే కొట్టి గ్యాస్ కట్టర్ సాయంతో ఏటీఎం డబ్బు మిషన్‌ను కత్తిరించి నగదును ఎత్తుకెళ్లారు. గోదావరిఖని గంగానగర్‌లోని ఫ్లైవర్ బ్రిడ్జి సమీపంలో ఉన్న మరో ఎస్‌బీఐ ఏటీఎంలోను వైర్లను కట్‌చేయడంతో అలారం మోగడంతో పారిపోయారు. గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522. NT-313886

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899. NT-319957

COMMERCIAL FOR SALE

★సికింద్రాబాద్, S.D. రోడ్, స్వప్నలోక్-సూర్యకిరణ్ కాంప్లెక్స్, 500 Sft., ఆఫీస్/గోడౌన్, 5వ అంతస్తు, సపరేట్ బాత్‌రూమ్, లిఫ్ట్/పార్కింగ్ కలిగిన కమర్షియల్ స్పేస్ అమ్మకం కొరకు కలదు. సెల్: 9246242210. NT-319436

CHANGE OF NAME

★I, SREENIVASULU DASARI, S/O DASARI SUBBAIAH, (Old name) R/o H.No. A-1, KK-2 Bungalows, Mandamarri, Mandal: Mandamarri, Dist: Mancherial. I have Changed my name as DASARI SRINIVASULU S/O DASARI SUBBAIAH, (New Name) NTK-317345

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

यूनियन बैंक ఆఫ్ ఇండియా | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | భారత ప్రభుత్వ రంగ సంస్థ | Andhra | Corporation
మంచిర్యాల శాఖ
చిరునామా: వెంకటేశ్వరా థియేటర్ ఎదురుగా, మార్కెట్ రోడ్డు, మంచిర్యాల-504208.
ఇ-మెయిల్: ubin0803634@unionbankofindia.bank

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
{సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)}

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మంచిర్యాల శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 7,73,007.50 (ఏడు లక్షల డెబ్బై మూడు వేల ఏడు రూపాయల యాభై పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీత: 1) శ్రీ వెన్నల రాము, 2) కో-అప్లికెంట్: శ్రీమతి వెన్నల జ్యోతి**, 3) కో-ఆబ్లిగెంట్: **శ్రీ నరేష్ దగ్గులను** కోరుతూ 01-07-2023 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **05 ఫిబ్రవరి, 2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 09-10-2023 నాటికి **రూ. 7,73,007.50 (ఏడు లక్షల డెబ్బై మూడు వేల ఏడు రూపాయల యాభై పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

శ్రీ వెన్నల రాము, తండ్రి శ్రీ వీరయ్యకు చెందిన 29.10 చ.గజాల అవిభాజ్య వాటా భూమితో 775 చ.అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన మంచిర్యాల, గౌతమి నగర్, ట్రినిటి స్కూల్ దగ్గర, సర్వే నం. 236, 237, 237/a, బ్లాక్ నం.12, అవినాష్ రెసిడెన్సీ, నివాస ఫ్లాట్ నం. 204 వద్ద గల నివాస భూమి మరియు భవనం యావత్తు **సరిహద్దులు: తూర్పు:** బొడ్డు శంకరయ్యకు చెందిన ఇల్లు/ ఫ్లాట్ నం. 203, పడమర: 40-0 వెడల్పు రోడ్డు/ ఖాళీ, ఉత్తరం: 18-0 వెడల్పు రోడ్డు/ ఫ్లాట్ నం.205 మరియు కారిడార్, దక్షిణం: చిలుకయ్యకు చెందిన భూమి/ ఖాళీ. యజమాని పేరు: **శ్రీ వెన్నల రాము,** డాక్యుమెంట్ నం. 1626/06, తేది: 28-02-2006

తేది: 05-02-2024 | **సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,**
ప్రదేశం: మంచిర్యాల | **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**